విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 30 జూన్ 2025 8 పేజీలు

పారిశుద్ధ్య విభాగంలో పర్మినెంట్ ఉద్యోగులకు

బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు,లీవ్ ఎన్ కాష్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) డిమాండ్ చేసింది.ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో మున్సిపల్ ఉద్యోగుల సమావేశం యూనియన్ నగర ఉపాధ్యక్షులు బంగారు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నందు పారిశుద్ధ్య విభాగం లో పనిచేస్తున్న 140 మంది పర్మినెంట్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు, లీవ్ ఎన్ కాష్మెంట్ తదితర బిల్లులు, మూడు సంవత్సరాల నుండి బకాయిలు ఉన్నాయన్నారు. వీరిలో చాలామందికి మూడు సంవత్సరాల నుండి ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు (6,12,18,24), బకాయిలు,9 నెలల ▶మిగతా 2లో..

యుద్ధాల పేరుతో ప్రజలకు అశాంతి

విశాలాంధ్ర - కాకినాడ : సీపీఐ రామ చంద్రపురం ఏరియా 18వ మహా సభ డాక్టర్ చెలికాని రామారావు భవనంలో జరి గింది, ముందుగా పార్టీ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు పెదపాటి నరసింహారావు ఎగుర వేశారు, ఆయన మాట్లాడుతూ సిపిఐ ఏరియా మహాసభ జయప్రదం కావాలని అన్నారు. ఈ మహాసభకి అధ్యక్ష వర్గంగా ఏఐటీయూసీ నాయకులు వి గోపాలరావు ప్రజానాట్య మండలి నాయకులు రాంబాబు వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ రావు హాజరైయ్యారు. ఈ మహాసభలో ముందుగా అధ్యక్ష వర్గం అనుమతితో మృతి చెందిన పార్టీ నాయ

కులకు, సభ్యులకు, సానుభూతి పరులకు సంతాపం తెలియజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్ర నాయకులు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచాన్ని గమనించినట్లయితే సామ్రాజ్యవాద శక్తులు యుద్ధాల పేరు తో ప్రపంచ ప్రజలకు శాంతి సుఖమైన జీవితాన్ని లేకుండా చేస్తున్నారని అన్నారు. జాతీయ పెట్టుబడి దారీ శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని లొంగదీ సుకుని వారి సంపదను పెంచుకోవడానికి అవసరమైన విధానాలు అమలు చేస్తున్నారు. ఈ దేశంలో ప్రజల్లో వ్యతిరే కత వస్తుంటే, సమైక్యతతో కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజల్లో మత విద్వేషాలు, కులత త్వాలు రెచ్చగొట్టి వారి పాలన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా త్యాగాలతో పునీతమైన భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులమైన మనమందరం ప్రజలకు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ▶మిగతా 2లో..

ప్రజల సొమ్ము.. మురుగు పాలు

- తూతూ మంత్రంగా సిల్టు తీత పనులు..
- సుమారు రూ.30 లక్షలు చెల్లించేందుకు రంగం సిద్ధం.

▶మిగతా 2లో..

GSL హాస్పిటల్స్
రాజానగరం - రాజమహేంద్రవరం

> జనరల్ హాస్పిటల్
> కేన్సర్ హాస్పిటల్
> త్వచ క్లినిక్
> సంతాన సాఫల్య IVF సెంటర్
> స్వతంత్ర మల్టీ స్పెషలిటీస్ హాస్పి

GSL స్వతంత్ర హాస్పిటల్ GSL జనరల్ హాస్పిటల్

జనరల్ మెడిసన్, జనరల్ సర్జరీ, గైనకాలజి, ఫల్మనాలజి, ఆర్థోపెడిక్స్ పీడియాట్రిక్స్, స్కిన్ డివియల్, ఇయన్‌టి, ఆప్తల్మాలజి, సైక్రియాట్రీ, ఎనస్థీషియా,డెంటల్

సూపర్ స్పెషాలిటీస్

- కార్డియాలజి, ఇంటర్వెన్షల్ కార్డియాలజి
- కార్డియోథోరాసిక్ సర్జరి, న్యూరాలజి, న్యూరో సర్జరి, యూరాలజి
- నెఫ్రాలజి, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి
- సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి, రిప్రొడక్టివ్ మెడిసిన్/ IVF Clinic
- రోబోటిక్ మరియు సాంప్రదాయిక పద్ధతుల్లో మోకాళ్ళ మార్పిడి సర్జీలు.
- వెన్నుముక సమస్యలకు కోతలేని ఫుల్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జీలు.
- బట్టతలకు సురక్షితమైన హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్

GSL General Hospital: 94406 70058
GSL Swatantra Hospital: 0883-2400407
IVF Clinic: 95423 80789
GSL Cancer Hospital: 77118 34567
Twacha Clinic: 63094 11666
Robotic Surgery: 77118 34567

బకాయిలు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

నుండి మెడికల్‌ బిల్లులు, రెండున్నర సంవత్సరాల నుండి చనిపోయిన, రిటైర్మెంట్‌ అయిన వారికి రావలసిన లీవ్‌ ఎన్‌ కాష్మెంట్‌ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదన్నారు. ఉద్యోగులు వారికి రావలసిన బకాయి బిల్లుల కోసం ఆఫీస్‌ చుట్టూ పదేపదే తిరుగుతున్న సాంకేతిక కారణాలు చెబుతూ చెల్లించడం లేదన్నారు. పారిశుధ్య ఉద్యోగులకు రావలసిన బకాయి బిల్లులు వెంటనే క్లియర్‌ చేయాలని వారు డిమాండ్‌ చేశారు.ఈ సమావేశంలో సభ్యులు హేదారి వంశీ, ఏ.ప్రసాదు,పొద్దుటూరి సురేష్‌, పుప్ప శంకర్‌, బంగారు లక్ష్మీ, అర్జీ సత్యవతి, మాదుగుల భవాని, తోట శాంతి, తదితరులు పాల్గొన్నారు.

జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - ఏలూరు : జులై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి పిలుపు ఇచ్చింది.ఆదివారం ఉదయం స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటీయూసీ సీనియర్‌ నాయకులు ఏలూరు ఏరియా అధ్యక్షులు కె. కృష్ణమాచార్యులు అధ్యక్షతన ఏఐటియుసి ఏలూరు ఏరియా సమితి సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కృష్ణమాచార్యులు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్‌ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ గత మే 20వ తేదీన జరగవలసిన దేశవ్యాప్త సమ్మె దేశంలో యుద్ధ వాతావరణం వల్ల వాయిదా పడిందని గుర్తు చేశారు.తిరిగి ఆ సమ్మె జూలై 9వ తేదీన జరుగుతుందని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత స్వాతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగ లోకి తొక్కి 4లేబర్‌ కోడ్లుగా మార్చిందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు దగ్గర నుండి,9వేతన ఒప్పందాల వరకు యజమానులు కనుకూలంగా, కార్మికులకు కఠిన తరంగా లేబర్‌ కోడ్లు ఉన్నాయని విమర్శించారు. కాబట్టి నాలుగు లేబర్‌ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు.కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి ఈ సమ్మె జరుగుతుందని తెలిపారు. యావత్తు కార్మిక వర్గం అంతా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమ్మెలో రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఏ ఐ టి యు సి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ. అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా కోశాధి కారి పుప్పాల కన్నబాబు,జిల్లా నాయకులు పి కిషోర్‌, మున్సిపల్‌ వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్‌ మాట్లాడారు.ఈ సమావేశంలో ఏరియా నాయకులు బరగడ పోతురాజు,ఎలగాడ శివకుమార్‌ , పుప్పాల శ్రీనివాస్‌,బోడెం వెంకట్రావు, వి.శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అశాంతి

(మొదటిపేజీ తరువాయి)

అధిక ధరలు, దోపిడి విధానాలలో వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జరిగే మహాసభలు జయ ప్రదం చేసుకొని, నిర్మాణం పెంచుకొని ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని అన్నారు. అలాగే ఏరియా కార్యదర్శి పెద్దిరెడ్డి రాము గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు జరిగిన కార్యక్రమం రిపోర్ట్‌ ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. డాక్టర్‌ చెలికాని స్టాలిన్‌ మాట్లాడుతూ పార్టీ సభ్యులందరూ సిద్ధాంతం పట్ల అవగాహన పొందేటట్లు రాజకీయ శిక్షణ తరగతులు చేపట్టాలన్నారు. అలాగే జులై 19, 20, 21 తేదీల్లో అమలాపురంలో జరుగు సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్‌ శామ్యూల్‌ మాట్లాడుతూ అంబేద్కర్‌ కోనసీమ జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా మహాసభ, రామచంద్ర పురం డాక్టర్‌ చెలి కాని రామారావు భవనంలో జరు గు తుందని, దానిలో ఇటీవల రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన హంస అవార్డు గ్రహీతలైన గొర్రెల రామిని, ఏలూరు సరోజని, మరియు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సబ్బి కనకా రావుకి అభినందన సత్కారములు జరుగుతాయి, ప్రజా నాట్యమండలి కార్యకర్తలు, సభ్యులు, కళా కారులు అందరూ కలిసి ప్రజానాట్యమండలి జిల్లా మహా సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ ఏరియా కార్యదర్శిగా పెద్దిరెడ్డి రాము, సహాయ కార్యదర్శిగా వి రాంబాబుని, 13 మందిని కార్యవర్గ సభ్యులుగా పాత కార్యవర్గం ప్రతిపాదనపట్టగా సభ్యులు ఆమోదించారు. అనం తరం సిపిఐ నాయకురాలు ఎస్‌ శారదా దేవి ఈ మహాసభ జయప్రదం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు.

మురుగు పాలు

(మొదటిపేజీ తరువాయి)

విశాలాంధ్ర - కొవ్వూరు : అత్త సొమ్ము అల్లుడు దానం అన్న చందాన కొవ్వూరు మేజర్‌ డ్రైనేజీలలో సిల్టు తీసే పనులకు సుమారు 30 లక్షలు సదరు కాంట్రాక్టర్కు చెల్లించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన మున్సిపల్‌ కౌన్సిల్‌ సమావేశంలో అజెండాలో మొదటి అంశంగా చేర్చిన సబ్జెక్టుకు కౌన్సిల్‌ ఆమోదం తెలిపింది. అయితే ఈ నేపథ్యంలో పట్టణంలోని 23 వార్డుల్లో జరిగిన సిల్ట్‌ తీత పనులు తూతూ మంత్రంగాను, మొక్కుబడిగాను జరిగినట్లు ఆయా వార్డుల ప్రజలు చెప్పుకుంటున్నారు. ఒకసారి సమావేశంలో వాయిదా పడ్డ ఈ అంశానికి నిన్న ఆమోదం లభించడం గమనార్హం. ముఖ్యంగా చెప్పుకోవాల్సి వస్తే కొవ్వూరు మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్‌ పోస్టు ఖాళీగా ఉంది ఈ పోస్ట్‌ ను ఒక ఉద్యోగికి ఇన్చార్జిగా ఇచ్చారు. అదేవిధంగా ఈ సిల్ట్‌ తీత పనులు ఔట్సోర్సింగ్‌ లో పనిచేస్తున్న సానిటరీ మేస్త్రి అదేవిధంగా ఇంజనీరింగ్‌ లో ఒక అధికారి పర్యవేక్షించినట్లు తెలుస్తోంది కొన్ని డ్రైన్లలో మనుషులతోనూ మరికొన్ని డ్రైన్లలో యంత్రాలతోనూ పనులు చేసినట్లు తెలుస్తోంది. ఈ పనులు చేస్తున్నప్పుడు ఆయా వార్డుల కౌన్సిలర్లకు కానీ వార్డుకు సంబంధించిన వ్యక్తులకు గాని ఏమి తెలియపరచలేనట్లు సమాచారం. గత సమావేశంలో ఈ పనులకు నిధులు సాధారణ నిధుల నుండి మంజూరు చేయడానికి సిద్ధ పడగా ఈసారి ఎల్‌ ఆర్‌ ఎస్‌, బిపిఎస్‌ నిధులనుంచి ఇవ్వటానికి కౌన్సిల్‌ సిద్ధపడింది ముఖ్యంగా ఈ సిల్ట్‌ తీత పనులకు ఒక కొలమానం కానీ నిబంధన గాని లేకపోవడంతో పనుల నాణ్యతను నిర్ధయించడానికి వీలు లేకుండా పోయిందన్న విమర్శలు విని పిస్తున్నాయి. ప్రతీ సంవత్సరం అధిక మొత్తంలో మురికి కాలువల్లో షిల్టు తీయడానికి నిధులు కేటాయించడం ఆ పనులను దక్కించుకోవడానికి గుత్తేదారులు పోటీ పడుతూ 25 శాతానికి పైగా కనిష్ట స్థాయికి చేసేందుకు టెండర్లు వేసి దక్కించుకొని తదు పరి నామ మాత్రంగా పనిని ముగించి ప్రజాధనాన్ని మురికిగుంట పాలు చేస్తున్న వైనంపై విజిలెన్స్‌ ఎంక్వయిరీ జరిపించాలని దీనిపై కలెక్టర్‌ దృష్టికి తీసుకు వెళ్లాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు. ఈ నేపథ్యం లో మున్సిపల్‌ ఉన్నతాధికారులు జరిగిన పనులను మరోసారి పరిశీలించి జరిగిన పనికి మాత్రమే బిల్లులు చెల్లించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొయ్యల గూడెం : ఇటీవల కాలంలో ఎక్కువ శాతం మహిళలలో ఎదురవుతున్న క్యాన్సర్‌ సమ స్యల గురించి ఉచిత క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ క్యాంపు నిర్వహించడం జరిగిందని సాయి రాకేష్‌ విద్యా సంస్థల చైర్పర్సన్‌ ఎస్‌ఆర్‌ ఆర్సి సుభద్ర దేవి పేర్కొన్నారు. ఆదివారం సాయి రాకేష్‌ విద్యా సంస్థల ఆవరణలో ఏలూరు వైభవ్‌ ఆదర్శ లైన్స్‌ క్లబ్‌, సాయి రాకేష్‌ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 150 మంది కి పైగా స్త్రీలకు ఆధునిక పరికరాలతో మణిపాల్‌ సూపర్‌ స్పెషాలిటీ వైద్య బృందం పరీక్షలు నిర్వహించారు. మహిళలలో ఎదురవుతున్న క్యాన్సర్‌ సమస్యల గురించి సుభద్ర దేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ ఆర్‌ ఆర్‌ నరసింహారాజు , ప్రిన్సిపాల్‌ రవి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌ ద్వారానే ఎంఈఓల బదిలీలు జరగాలి

ఎంఈవో-2 రాష్ట్ర సంఘం అధ్యక్షులు టీ.వీ రామకృష్ణ

విశాలాంధ్ర - పెంటపాడు: ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తయి నందువల్ల గత తొమ్మిది సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తున్న ఎంఈఓ -1 లను కౌన్సిలింగ్‌ ద్వారా బదిలీ చేయాలని,ఎంఈఓ -2 లను వారి కోరిక మేరకు కౌన్సిలింగ్‌ ద్వారా బదిలీ చేయాలని ఎంఈఓ-2ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు టీవీ.రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో ఎంఈఓ-1 పేరుతో 679 మంది ఎంఈఓ -2ల పేరుతో 679 మంది ఒకే కేడర్‌ వారు రెండు పోస్టులు పనిచేస్తున్నారన్నారు.ఎంఈఓ-2లు గత రెండు సం"ల నుండి 154 జీవో ద్వారా సృష్టించబడ్డాయని,ఎంఈఓ-1, 2 పోస్టులలో గ్రేడ్‌ 2 హెడ్‌ మాస్టర్‌ ల నుంచి కన్వర్షన్‌ ద్వారా నింపబడ్డాయన్నారు.అప్పటికే గ్రేడ్‌-2 హెడ్‌ మాస్టర్లు డిడీవోలుగా పని చేశారన్నారు. కానీ గత ప్రభుత్వం వివక్ష ద్వారా, ఎంఈఓ-1 లను డీడీవోలుగా, ఎంఈఓ-2 లను నాన్‌ డిడిఓలుగా విభజించి వారి ఇరువురిని సమాన హోదాకు దూరం చేశారన్నారు. ఎంఈఓ-1 పోస్టులలో పనిచేసే వారు గత 9 సం"లుగా ఒకే స్థానంలో పని చేస్తున్నారని,దీనివల్ల పరిపాలన వ్యవస్థ చిన్నాభిన్నం అవడంతోపాటు విద్యాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంఈఓ-2 లు చేరిన తరువాత విద్యావ్యవస్థను చక్కదిద్దడంలో సఫలీకృతం అయ్యారన్నారు. కానీ ఇద్దరి మధ్య గత ప్రభుత్వం సృష్టించిన అసమానతల వల్ల ఎంఈఓ-1 అంటే ఎక్కువగా, ఎంఈఓ-2 అంటే తక్కువగా విద్యా వ్యవస్థలోను,ప్రజల్లోను అసమానతలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంఈఓ-1,ఎంఈఓ-2 అనే పదాలను తొలగించి ఇద్దరినీ ఎంఈఓ లుగా పరిగణించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు పూర్తయి నందువల్ల గత తొమ్మిది సం"లుగా ఒకే చోట పనిచేస్తున్న ఎంఈఓ-1 లను కౌన్సెలింగ్‌ ద్వారా బదిలీ చేయాలని,ఎంఈఓ-2 లకు వారి కోరిక మేరకు కౌన్సిలింగ్‌ ద్వారా బదిలీలు చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర విద్యా కమిషన్‌ వారు అనేక సమావేశాల్లో పనితీరు సూచికల ద్వారా బదిలీలు చేస్తామని చెప్పడం ఇబ్బందికరం అని,ఇది ఎంఈఓ-2 లకు గొడ్డలి పెట్టు వంటిదని, నిజాయితీ గల అధికారులకు కాకుండా,అధికారులు, ప్రజాప్రతినిధులు, చుట్టూ తిరిగేవారికి లాభం చేకూర్చే విధంగా ఉందని ఆరోపించారు.సరైన విధానం కాదని,తక్షణమే ఎంఈఓ ల బదిలీలను చేపట్టి విద్యా వ్యవస్థను సక్రమ మార్గంలో నడిపించేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వృద్ధులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దివంగత పారిశ్రామికవేత్త పోతన శేషగిరిరావు వృద్ధాశ్రమాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించే వారని రోటరీ క్లబ్‌ కల్పవృక్ష వృద్ధాశ్రమం నిర్వాహకులు మాదేటి అప్పలరాజు తెలిపారు. వైసిపి పోలవరం నియోజకవర్గ నేత, బయ్యనగూడెం వాసి, దివంగత పారిశ్రామికవేత్త పోతన శేషగిరిరావు జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు గణేష్‌ రాయుడు సౌజన్యంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ఒక రోజుకు సరిపడా భోజనం వసతి, పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదేటి సత్యనారాయణ, దారం సత్తిరాజు, యాతం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

మాంసపు విక్రయ దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - లింగపాలెం: మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో నాణ్యతలేని గొర్రె, మేక, పశు మాంసపు విక్రయాలు జరుగుతున్నాయని విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై పశుసంవర్ధక, పంచాయతీ శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఆదివారం మాంసపు దుకాణాలలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు లింగయ్య, డిప్యూటీ ఎంపీడీవో సుందరి పర్యవేక్షణలో తనిఖీలు జరిగాయి. తనిఖీలలో విక్రయదారులకు పలు సూచనలు చేశారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే మాంసపు విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వీరు హెచ్చరించారు. మాంసపు విక్రయాలలో నాణ్యత లోపించినా, కల్తీ జరిగినట్లు తెలిసినా ధర్మాజీగూడెం పంచాయతీ కార్యదర్శికి, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు లింగయ్య తెలిపారు.

చిన్న ప్రీమియం పెద్ద రక్షణ

నేటి నుంచి నమోదు కార్యక్రమం...

విశాలాంధ్ర - ఏలూరు: జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి సహకారంతో ఏలూరు జిల్లా వ్యాప్తంగా మూడు నెలల పాటు అర్హులందరికీ పూర్తి నమోదు కార్యక్రమ ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అటల్ పెన్షన్ యోజన ద్వారా60 ఏళ్ల తర్వాత నెలకు రూ.1000 నుంచి 5వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు.చందాదారుడు మరణించినపుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడి, అతని జీవిత భాగస్వామి మరణించిన తరువాత, నామినీ 60 సంవత్సరాల వయస్సు వరకు సేకరించిన పెన్షన్ సంపదను అందుకుంటారన్నారు. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులని ఆయన పేర్కొన్నారు. పిఎం సురక్ష బీమా యోజన ఈ పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. సంవత్సరానికి రూ. 20 ప్రీమియం మాత్రమేనని, 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు. పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల జీవిత బీమా కవర్ మాత్రమేనని, వార్షిక ప్రీమియం సంవత్సరానికి కేవలం రూ.436 మాత్రమేనని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు. అర్హత ఉన్న షరతులకు లోబడి ఉంటుందన్నారు. బ్యాంకు మిత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను నేడు సోమవారం మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నేటి ఉదయం గం.10 నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్,లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు.

కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- టి నరసాపురం: ఆటో కొనుక్కోవడానికి డబ్బులు ఇవ్వలేదని కలుపుమందు తాగి ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన పై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మహంకాళి వెంకటేశ్వరరావు (38) వికలాంగు రాలైన భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తనకు ఆటో కొనుక్కోవడానికి డబ్బులు కావాలని భార్యని, బావ గుండు గౌరి శంకర్ ని అడుగుతుండే వాడని, ఈనెల 27న మధ్యాహ్నం వారిని డబ్బులు కోసం డిమాండ్ చేశాడని వారు ఇవ్వకపోవడంతో గొడవపడి తనవెంట తెచ్చుకున్న కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

కాలువ పూడికతీత పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - నరసాపురం: సార్వ సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా కాలువ పూడికతీత పనులు చేపట్టామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మండలంలోని సాగునీటి సరఫరా మెరుగుపరిచే లక్ష్యంగా సీతారామపురం నుండి ఎల్బీ చర్ల వరకు ఉన్న రామన్నపాలెం కాలువలో పూడిక తీత పనులకు శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. రామన్నపాలెం కాలువ పూడిక తీత పనులు రూ. 7.6 లక్షలతో చేస్తున్నామన్నారు. కాలువ పునరుద్దరణ ద్వారా పై ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతాల వరకు సాగునీరు సమర్ధవంతంగా చేరేలా చేయడం లక్ష్యం అన్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందేలా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా డెల్టా వైస్ చైర్మన్ గుబ్బల మారాజు, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, పులి భుజంగరావు, ఇంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తల నడుమ టీడీపీ సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - టి నరసాపురం : మండలంలో టిడిపి సంస్థాగత ఎన్నికల కమిటీ నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయాల సేకరణ పలు ఉద్రిక్తతల మధ్య సాగింది. మండలంలో టిడిపిలో రెండు గ్రూపుల మధ్య వర్గ విభేధాలు మరోసారి భహిర్గతం అయ్యాయి. గతకొంత కాలంగా మండలంలో టిడిపి నాయకుల మధ్య వర్గపోరు కొనసాగుతుండగా ఇటీవల గ్రామ కమిటీల ఎంపిక విషయంలో ఆదిపత్యం కోసం ఇరువర్గాల నాయకులు పోటీపడ్డారు. దీంతో గ్రామ కమిటీల ఎంపికకు జిల్లా, రాష్ట్ర నాయకత్వం పరిశీలకులను నియమించడంతో పోలవరం నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎంఎల్సీ అంగర రామ్మోహనరావు, వెంకటనారాయణ, మండల పరిశీలకులు గుత్త వెంకటేశ్వరరావు, నియోజక వర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎన్ కళ్యాణమండపంలో కమిటీల ఎంపికకు కార్యకర్తల అభిప్రాయాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పరిశీలకులు ఒక్కో పంచాయితీ నుంచి కార్యకర్తలను పిలిచి అభిప్రాయాలు సేకరిస్తున్న క్రమంలో కార్యకర్తల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కార్యకర్తలను సముదాయించి అభిప్రాయ సేకరణ కొనసాగించారు. ప్రతి పంచాయతీలో గ్రూపులుగా ఉన్న నాయకులు తమ వర్గానికి చెందిన నాయకుడిని పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని ఆ దిశగా ప్రయత్నాలు చేయడంతో మండలంలో సంస్థాగత ఎన్నికల ఎంపిక సాధారణ పంచాయితీ ఎన్నికలను తలపించింది. 15 పంచాయితీలకు 12 పంచాయతీల్లో అభిప్రాయ సేకరణ పూర్తి చేసినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు విలేఖరులకు తెలిపారు. సంస్థాగత ఎన్నికల కమిటీలకు ఎవరు ఎంపికవుతారో నని మండలంలోని నాయకులందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. కార్యకర్తలు తెలిపిన అభిప్రాయాలను పరిశీలించి కమిటీ ఎంపికలు నిర్ణయిస్తామని పోలవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ మూర్తి, నల్లూరి వెంకట చలపతిరావు, తోట లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి మోహన్ రావు, ఆచంట సూర్యనారాయణ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అమూల్యం

విశాలాంధ్ర - భీమవరం: లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి అన్నారు. భీమవరం లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరం నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి సమాజాభివృద్ధికి సభ్యులు కృషి చేయాలని అన్నారు. సమాజసేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అద్వితీయమని, మరిన్ని సేవలు చేస్తూ భీమవరం లయన్స్ క్లబ్ స్ఫూర్తిగా నిలవాలని విశ్రాంత న్యాయమూర్తి అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కన్వీనర్ చిలువూరి కృష్ణంరాజు మాట్లాడుతూ త్వరలో భీమవరం నియోజకవర్గంలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తామని, రెండేళ్లలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ బొండా రాంబాబు, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని, మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని లయన్స్ క్లబ్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్‌గా బొండా రాంబాబు, సెక్రటరీగా అల్లు తులసి ప్రసాద్, కోశాధికారిగా కనగర్ల రామకృష్ణ, జోన్ చైర్మన్ గా నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కో ఆర్డినేటర్ గా పేరిచర్ల మూర్తి రాజు, వైస్ ప్రెసిడెంట్ గా విఎస్ నాగేశ్వరరావు, గోపిశెట్టి మురళీ కృష్ణారావు, క్లబ్ అడ్మినిస్టేటర్ నందమూరి రాజేష్, సర్వీస్ చైర్మన్ గా సరోజిని మహ్మద్, మార్కెటింగ్ చైర్మన్ గా నారేడిమిల్లి మహేష్ కుమార్, పేరిచర్ల కృష్ణంరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ ఆర్వీ సూర్యనారాయణ రాజు, యిర్రింకి సూర్యారావు, గాదిరాజు సుబ్బరాజు, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాధ రాజు, ఎస్.కృష్ణంరాజు, కారుమూరి సత్యనారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఓలేటి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పులవర్తి రామకృష్ణ, సుభద్ర దేవి, పలివెల సురేంద్ర, అరవ వర ప్రసాద్, కోయ కిశోర్, కొమ్ముల మురళీ, పేర్ని సుబ్రమణ్యం, డివిన్నార్ విద్యా సంస్థల అధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, ఉపాధ్యక్షులు పాండు రంగరాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నేడు యధావిధిగా మీకోసం

- కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జూన్ 30న సోమవారం జిల్లా స్థాయితో పాటు డివిజనల్, మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చున్నారు. అర్జీదారులు అర్జీలను మీకోసం. ఎపి.గవ్. ఇన్ వెబ్సైట్ నమోదు చేసుకోవచ్చని అలాగే వారి అర్జీల నమోదు, వివరాలు 1100కి కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

జులై 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - భీమ వరం : జులై 7న ఎంఆర్ పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి గొల్ల శ్రీనివాస్ అన్నారు. ఎం.ఆర్.పి.ఎస్ భీమవరం నియోజకవర్గం అధ్యక్షులు తాతపూడి రాంబాబు అధ్యక్షతన ఆదివారం భీమవరం రూరల్ మండలం గొల్లవానితిప్పలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పండుగలా నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రత్నరాజు, నాయకులు సవరపు రెడ్డి, మంద జజాన్, మెరిపే విజయ కుమార్, తాతపూడి రత్నరాజు, మంద ఆమోసే, అడ్వకేట్ బోకూరి విజయ రాజు, మెరిపే గంగాధర్, సిర్రా శ్రీనివాస్, కోపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు ఎంపీహెచ్ఏలుగా పదోన్నతులు

విశాలాంధ్ర- ఏలూరు : జిల్లాలోని సచివాలయంలో పనిచేస్తున్న 256 మంది గ్రేడ్ -3 ఏఎన్ఎంలకు ఎంపిహెచ్ఏలుగా పదోన్నతులు కల్పిస్తూ డిఎంహెచ్వో మాలిని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏపీఎన్జీవో పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు శ్రీనివాస్, నెరుసు రామారావు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆదివారం ఏలూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలిని, పరిపాలన అధికారి గంగాభవానిలను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకి పదోన్నతులు విషయంలో ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి డిఎంహెచ్వోకి తగు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ - 3 ఏఎన్ఎంలు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు పాల్గొన్నారు.

కిరాణా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - గణపవరం : గణపవరం భువన పల్లి సరిపల్లె కిరాణా అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం గణపవరం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న రామచంద్రపురం శ్రీ కృష్ణ ఆలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కిరాణా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా భైరబోయిన మాల్యాద్రి యాదవ్ కార్యదర్శిగా శేగు సుబ్రహ్మణ్యం కోశాధికారిగా జువ్వల వెంకటేశ్వర్రావు గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి బాల పెనుగంటి రాము ఎన్నుకోన్నారు. ఈ సమావేశంలో కొత్తగా యూత్ కార్యవర్గాన్ని కూడా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల కిరాణా షాపు యజమానులు పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నిర్మల కుమారి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం విద్యార్థులందరూ కలిసి శ్రీ సచ్చిదానంద వెంకటేశ్వర అవధూత సాయి ఓల్డ్ ఏజ్ హోమ్ గణపవరంలో ఉండే 60 మంది వృద్ధులకు, భోజనం, వస్త్రాలు, పండ్లను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపల్ డా.కె. స్వరూప రాణి, ఎన్ వి శ్రీనివాసరావు,డా. ఎస్‌కె పర్వీన్, ఎస్‌కె మొయిన్ అన్సారి, శ్రీ పి. భాస్కరరావు తదితర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

పారదర్శక పాలన కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : పారదర్శక పాలన కూటమితోనే సాధ్యమని జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ అన్నారు. మంచి ప్రభుత్వంపై అవగాహన శిక్షణ సదస్సు జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలనతో తొలి ఏడాది పూర్తయిందన్నారు.జూలై 2 నుంచి ప్రారంభించనున్న గడపగడపకు మంచి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో అనుసరించవలసిన విధివిధానాలను ఆయన వివరించారు. ప్రతి వార్డులో డోర్ టూ డోర్ పర్యటించి,పాలనలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగంగా హామీలు, కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నారు. ఈకార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్,కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర్రావు,పెనుమర్తి రామ్ కుమార్, షేక్ ముస్తఫా,బొబ్బర రాజ్ పాల్,29 వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త నీరుకొండ రాము వైద్యం కోసం రూ.50వేల ఆర్థిక సహాయం అందించి మంచి మనసు చాటుకున్న మాజీ మాజీ ఎంపీ మాగంటి బాబు ను పలువురు ప్రశంసిస్తున్నారు. కార్యకర్తలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు పార్టీకి వాడు కోవడం కాకుండా ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మంచి పరిణామమని స్థానిక టిడిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని 9 వ వార్డు బాట గంగానమ్మ లేఅవుట్ కాలనీ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరుకొండ రాము కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తుండడంతో పట్టణ టిడిపి నాయకులు మాగంటి బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన రూ. 50వేల చెక్కు పట్టణ నాయకులకు అందించి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, పెనుమర్తి రామకుమార్, గుమ్మడి హరికృష్ణ ప్రసాద్,బొబ్బర రాజాపాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్,పదో వార్డు కౌన్సిలర్ తెలగారపు జ్యోతి,9వ వార్డు అధ్యక్షుడు సుంకర లక్ష్మణరావు, 11వ వార్డు అధ్యక్షుడు కరణం రాంబాబు, పూతి శేఖర్, తెలగారపు సాయి సత్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు గద్దె జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

12వ పిఆర్సీని వెంటనే నియమించాలి

విశాలాంధ్ర -భీమవరం : 12వ వేతన సవరణ కమిటీని వెంటనే నియమించి ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్టీయు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏఆర్.కె.ఆర్ మున్సిపల్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్, జీపిఎఫ్, పిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోవడంతో ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోయారని ఇళ్లల్లో శుభకార్యక్రమాలు వంటివి కూడా జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బదిలీలు, పదోన్నతులు పూర్తయినందున ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో డీఎస్సీ అభ్యర్థులు వచ్చేవరకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించి పాఠశాల విద్యా బోధనకు ఆటంకం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన సూచించారు. ఆ విధంగా వీటిని చేపట్టాలని డిమాండ్ చేశారు. 2008, 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల వయో పరిమితికి పెంచి వారిని రెగ్యులర్ విధానంలో నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి వర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.వి.రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దావీదు, జిల్లా ఆర్థిక కార్యదర్శి పి.వి.డి.ప్రసాద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు.

సీపీఐ ఏలూరు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఏలూరు : సీపీఐ ఏలూరు జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయాలని ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా రెండవ మహాసభల గోడ పత్రికను ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్‌లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాగతంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి గ్రామ శాఖ నుండి జాతీయ సమితి వరకు నిర్వహించుకునే మహాసభలు ఏలూరు జిల్లాలో గ్రామ మండల శాఖల మహాసభలు పూర్తిచేసుకుని ఏలూరు జిల్లా 2వ మహాసభలు జూలై నెల 5,6,7 తేదీలలో చింతలపూడి మండలంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయ దానికి ఏలూరు ఏరియా నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు,కార్మిక, ప్రజా సంఘాల నుండి 5వ తేదీ చింతలపూడిలో జరిగే భారీ ప్రజా ప్రదర్శనలో అనంతరం జరిగే బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ దేశంలో ప్రజల కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలను నిర్వహించి, భారతదేశ లౌకిక రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని సంరక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, శాయన అభిలాష్ కుమార్,గొర్లి స్వాతి, కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు, గ్రంధి నాగ రవి కిషోర్, ఏ.సాకేత్ పాల్గొన్నారు.

జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - భీమడోలు : జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలను భీమడోలులో స్థానిక ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సంతమార్కెట్ సెంటర్ లోని దాగూరే, కలామ్ వేదిక వద్ద భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు దాగూరే,కలామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కెమెరా సృష్టి, ఫోటోగ్రఫీ రూపకల్పన, నేటి ఆధునికయుగంలో ఛాయాచిత్ర ప్రాముఖ్యతను సంఘ నాయకులు వివరించారు. ఫోటోగ్రఫీని వృత్తిగా చేపట్టి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్న ఫోటోగ్రాఫర్ సోదరులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రాయితీ రుణాలు ఇచ్చి ఫోటోగ్రఫీ కళను ఆదుకోవాలని సంఘ నాయకులు కోరారు. ఈసందర్భంగా జులై 4,5,6తేదీల్లో విజయవాడ కానూరు రోడ్డులో నిర్వహిస్తున్న విజయవాడ ట్రేడ్ షో ఎగ్జిబిషన్ బ్రోచర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దాక్టారపు శ్రీరామ్,గౌరవాధ్యక్షులు పిల్లి బ్రహ్మారావు, పుల్లాభోట్ల రామ్మూర్తి,ఏవి రంగారావు, డీ.శ్రీనివాస్, సురేష్, ఏ.నాగరాజు, చిన్ని,పి.నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఎంపీ సూచించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని “మై టీడీపీ యాప్”లో నమోదు చేయాలని ఎంపీ తెలిపారు. దీని వల్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల పనితీరు పార్టీకి తెలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు



విశాలాంధ్ర - ఏలూరు : పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కట్టా శారదా సతీష్ సిబ్బందితో కలిసి పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.3,500 నగదును, 2కోడి పుంజులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ శారదా సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శారద సతీష్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారాన్ని పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు,డయల్ 112 కు సమాచారం అందిస్తే ఎడ వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియ చేశారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరు మల శ్రీవారి నిత్యాన్న దాన పథకానికి రూ.3. 11లక్షల విరాళం సమకూ రింది. తూర్పుగోదావరి జిల్లా దవళేశ్వరానికి చెందిన దండుబో యిన వీర వెంకట సర్వేశ్వరరావు రూ. లక్ష, ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన చపలమడుగు దానేశ్వరరావు రూ. 1లక్ష, ఏలూరుకు చెందిన మారుసీళ్ల కృష్ణారావు రూ. 1.11లక్షలు విరాళం ఇచ్చారు. దాతలు ఈ విరాళాలను ఆలయ కార్యాలయంలో ఆదివారం జమ చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఏఈవో నటరాజారావు, సూపరిం టెండెంట్ హయగ్రీవాచార్యులు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలను, నిత్యా అన్నదాన పత్రాలను అందజేశారు.

హరిత కాకినాడ కోసం నిరంతర కృషి

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక బీచ్ వద్ద ఉన్న స్థలంలో ఆల్ ఈజ్ వెల్ సభ్యులచే వెయ్యి కొబ్బరి చెట్లు నాటే మహా సంకల్పం నేటితో ముగిసిందని ఆల్ ఈజ్ వెల్ ఫౌండర్ కిషోర్ చెప్పారు. మన కాకినాడ బీచ్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో గత ఆరు నెలలగా వెయ్యి కొబ్బరి మొక్కలు నాటాలన్న మహా సంకల్పంతో మా సభ్యులందరూ నిరంతరంగా శ్రమించారని, ఈ హరిత యజ్ఞంలో మాకు సహకరించిన ప్రభుత్వ అధికారులకు గ్రీన్ కో వారికి ప్రజా ప్రతినిధులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" మన కాకినాడను హరిత నగరంగా చేయడానికి మా ఆల్ ఈజ్ వెల్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలందరూ కూడా ఈ హరిత విప్లవంలో పాలుపంచుకుని మన కాకినాడను హరిత నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివిఎస్ ఎన్ రెడ్డి, డా రాజ్ కుమార్, కర్రి శ్రీనివాస్, వినోద్, వెంకట్ నారాయణ, చక్రధర్, కమలాకర్, రాజేంద్ర రెడ్డి, కమలాకర్, డా అనంతలక్ష్మి, డా చిట్ల కిరణ్, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహా టీవీ పై దాడికి జర్నలిస్టుల ధర్నా

విశాలాంధ్ర - అమలా పురం : హైదరాబాదులో మా టీవీ పై మా టీవీ కార్యాల యంపై జరిగిన దాడి నిరసనగా అమలాపురంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ కదం తొక్కారు. స్థానిక గడియార స్తంభం నుండి డిఎస్పి కార్యాలయం వరకు నిర సన ప్రదర్శన చేశారు. మహా టీవీ పై దాడి ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని మీడియా స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎంఎన్వి ప్రసాద్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కొర్లపాటి ప్రదీప్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బషీర్, ముక్కామల చక్రధర్, రంకిరెడ్డి రామకృష్ణ, టికే విశ్వనాథ్, ఆచంట వెంకట్, రంబాల నాగ సత్యనారాయణ, జ్యోతి ప్రకాష్, చొల్లంగి శేఖర్, మాత వెంకటేష, చొల్లంగి ప్రసాద్, మామిడి శెట్టి విష్ణు, సిహెచ్ సూరిబాబు, రాము, హరిబాబు, జనసేన నాయకులు సూదా చిన్న, పిండి రాజా, కొప్పుల నాగ మానస, బిజెపి నాయకులు యల్లమెల్లి కొండ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఎన్టీఆర్ భరోసా, సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ, పి.4 గ్రామ సభలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా మలకపల్లి పర్యటన సందర్భం లో ఆదివారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా యంత్రాంగం తో కలిసి తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం.లో పర్యటించారు. కలెక్టర్ తో పాటు ఎస్పీ డి నరసింహ కిషోర్ లు ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ ఇంచార్జి పెందుర్తి వెంకటేష్ తదితరులు మలకపల్లి విచ్చేసారు. సభాస్థలం, పింఛన్ పంపిణీ, తదితర కార్య క్రమాల నిర్వహణకు అనువైన ప్రదేశాలు పరిశీలించేందుకు జిల్లా యంత్రాంగం, రెవిన్యూ డివిజన్, మండల యంత్రాంగం మలకపల్లి లో పర్యటించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డి.ఎస్పీ దేవకుమార్, ఆర్డీవో రాణి సుష్మిత, తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఈఓపిఆర్డీ వీరన్న, ఏ.పి.ఎం మంగాయమ్మ, పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి టీడీపీ నాయకులు కంటమని రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, మద్దిపాటి ప్రకాశం, సర్పంచ్ రాపాక రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆసుపత్రి సమీపం లో ముఖ్యమంత్రి రచ్చబండ కార్యక్రమం, సామాజిక పింఛన్, చర్మకారుల పింఛన్, వృద్ధులకు రేషన్ పంపిణీ కార్యక్రమాలు కై స్థల పరిశీలన జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాట్ల చేయటం లో సిబ్బంది నిమగ్నమయ్యారు.

సీపీఐ మహాసభల జయప్రదానికి తోడ్పాటును అందించాలి

విశాలాంధ్ర - కాకినాడ : 19 జూలై 2025 2 గంటలకు అమలాపురం స్థానిక చింతపల్లి కృష్ణ మూర్తి స్మారక స్థూపం వద్ద నుంచి పార్టీ ప్రదర్శనా అనంతరం జరుగు బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని పార్టీ, ప్రజాసంఘాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి సత్తిబాబు పిలుపు ఇచ్చారు. విభజన జిల్లాలు నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా 2వ మహాసభలు నేపద్యంలో ముందుగా జరగనున్న పార్టీ శాఖా, మండల, నియోజకవర్గ మహా సభ నిర్వహణ కోసం ప్రిపరేషన్ మీటింగ్ అంతర్వేది కారలో కేశవశెట్టి స్వగృహం నందు సఖినేటి పల్లి మండలం కార్యదర్శి కామ్రేడ్ గెద్దం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సావేశంలో నియోజక వర్గ కార్యదర్శి దేవా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా మహాసభ ఆహ్వాన పత్రికలో అదే విధంగా మహాసభల కరపత్రంలో జిల్లాలో సిపిఐ

పార్టీ, పోరాటాలు, నాటి తరం కమ్యూనిస్టులు త్యాగాలు, భద్రాచలం వరకు విస్తరించి ఉన్న తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల్లో సాధించిన విజయం పరంపరలు ప్రజల ముందుకు తీసుకుని రావడం జరిగిందని. కరపత్రం పంపిణీ పార్టీ మహాసభల ప్రచారం జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభించి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అత్యధిక జనాభాను కలిసి వివరించాలని కోరారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెల్లు బోయిన తాతాజీ, మండల సహాయ కార్యదర్శి దొండపాటి చిట్టి రాజు, పార్టీ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ జంపన ప్రసాద్ రావు, సీనియర్ నాయకుడు దీపాటి గంగాజలం, దిండి పార్టీ శాఖా కార్యదర్శి దొండపాటి బానోజీలు హాజరై మాట్లాడారు. అనంతరం సమావేశం ఈ క్రింది తీర్మానాలు చేసింది. జూలై 5న సఖినేటిపల్లి మండల మహసభ మూడుతూములు వద్ద గల గెద్దం ప్రభాకర్ ఇంటి స్థలంలో జరపాలని. నియోజకవర్గ మహాసభను మలికిపురంలో జరుపాలని సమావేశం తీర్మానించింది. మహాసభల నిర్వహణకు ప్రచారానికి, నిర్వహణ ఖర్చు కోసం ప్రజలు, పార్టీ సభ్యులు సానుభూతి పరులు రైతులు కార్మిక సంఘాల కార్యకర్తలు సంపూర్ణ తోడ్పాటు అందించి ముందుకు నడిపించాలని సమావేశం పిలుపు నిచ్చింది. పార్టీజిల్లా మహాసభకు 19 తేదీన ఛలో అమలాపురం రాజోలు నియోజకవర్గం నుంచి 300 మంది తగ్గకుండా 500 మంది హాజరు కావాలని సమావేశం తీర్మానించింది అని తెలిపారు.

టీడీపీ ఎస్సీ సెల్ విస్తృత సమావేశం

విశాలాంధ్ర - కడియం : దళితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని తెలుగు దేశం అధికార ప్రతినిధి జల్లి కృపారావు జిల్లా కమిటీ సభ్యులు కాయల సత్యనారాయణ అన్నారు. కడియం మండలం, కడియపులంక దోసాలమ్మ కాలనీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం అధికార ప్రతినిధి జల్లి కృపారావు కమిటీ సభ్యులు కాయల సత్యనారాయణ ఆధ్వర్యంలో కడియం మండల టిడిపి ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో మంది దళితులను హింసించారని అన్నారు. దళితులను హింసించిన వారిని రక్షించిన ఘనత కూడా ఆయనకే చెందుతుందన్నారు. డాక్టర్ సుధాకర్‌ని బట్టలు విప్పి రోడ్డుపై కొట్టించిన సంఘటనలు ఎప్పటికీ మరువలేమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సి కమిషన్ చైర్మన్ గా దళితరత్న కె ఎస్ జవహర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా మద్దా మణిలకు ఉన్నత పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నారా లోకేష్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కనికల్ల బుల్లియ్య, మండల స్థాయి నాయకులు చింత పర్తి నాగేశ్వరరావు, మందపల్లి రత్నరాజు, బి జాన్ బాబు, జి రాజు బాబు, విపత్తి శ్రీను, పత్తి ప్రకాష్, డి సుబ్బారావు, పల్లి సురేష్, శీలం గోపాలం, ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అనపర్తి : ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కెఎస్ జవహర్‌కు ఎమ్మెల్యే నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కేఎస్ జవహర్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలతో సత్కరించారు.

కళలతో సులువుగా ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ ర్యాలీ విద్యార్థులు వారి చదువుతో పాటు వారికి ఇష్టమైన కళల లో నైపుణ్యం పొందడం ద్వారా వారు చేరు కోవాలనే లక్ష్యాలు సులువుగా చేరుకోవచ్చని ప్రముఖ మనస్తత్వవేత్త చింతా శ్యామ్ కుమార్(శ్యామ్ జాదూగర్) అన్నారు. ఇది ఈ మధ్యకాలంలో పదో తరగతిలో ఉత్తమ మైన ఫలితాలను సాధించి ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయిన అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులు పెండం నాగేశ్వరి, కోపెల్ల భారతిలు రుజువు చేశారని వీరిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని శ్యామ్ వారిని అన్నపూర్ణ దే కేర్ హోమ్‌లో ఘనంగా సత్కరించారు.

ఏజెంట్ల సమస్యలను ఏఓఐ యూనియన్ ద్వారా ప్రతిఘటిస్తాం

విశాలాంధ్ర - అమలాపురం : లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి ఏఓఐ సర్వ సభ సమావేశం ఆది వారం అమలాపురం బ్రాంచ్ కార్యాలయంలో ఏవోఐ యూని యన్ అధ్యక్షులు సానబోయిన వీరభద్ర రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రాజమండ్రి డివిజన్ ఎల్ ఐసి ఏఓఐ యూని యన్ అధ్య క్షుడు వై విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అలాగే డివిజనల్ జనరల్ సెక్రెటరీ వి నాగిరెడ్డి మరియు డివిజనల్ ట్రెజరర్ రామకృష్ణ విచ్చేశారు. డివిజన్ అధ్యక్షుడు విశ్వేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఏజెంట్స్‌కు జరిగే నష్టాలను ఏవోఐ యూనియన్ ద్వారా ప్రతిఘటి స్తామని ఈ సమావేశంలో ఆయన హెచ్చరించారు. అదేవిధం

గా జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్స్ ఎంప్లాయిస్‌కి అనుసంధానంగా కలిసి మెలిసి పనిచేసుకుంటూ వెళ్లాలని ఆయన సూచించారు. అలాగే మరో ముఖ్య అతిథిగా బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైతే ఏజెంట్స్‌కు ఆదాయం విధానంలో మార్పులు గ్రహించి వ్యాపారాన్ని పెంచుకొని మీ యొక్క ఆదాయం గతం కంటే రెట్టింపు ఆదాయం సంపా దించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ అంబాజీపేట మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో నూతనంగా వచ్చిన పాలసీల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. అలాగే నూతనంగా అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు తీసుకుని కార్యాలయానికి వచ్చిన మధుబాబు మాట్లాడుతూ ఏజెంట్స్‌కి కస్టమర్స్‌కి సర్వీసు పూర్తి సహకారాలు అందించడంలో సహకరిస్తానని ఆయన ప్రసంగించారు. అలాగే ఎల్ఐసి ఏవోఐ యూనియన్ ప్రారంభించిన నుంచి ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలను ఖర్చులను నివేదిక రూపం లో ట్రెజరర్ డివి స్వామి సమావేశంలో సభ్యులకి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జీ వినాయక రావు, ట్రెజరర్ డిఎస్ స్వామి ఆర్గనైజింగ్ సెక్రెటరీ పీకే మహాలక్ష్మి, ఎల్‌వివి లక్ష్మి వై ఆదినారాయణ, కే మధు, ఏ బాబ్జి, కే రమేష్, కే శ్రీనివాస్, ఎం గౌడ, కే వీరస్వామి, ఎం నాగభూషణం, కే వీరాంజనేయులు, ఎన్ సత్యనారాయణ, జి గణేష్ , ఈసీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు లేని పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ సాధ్యమా..?

- ఉన్న వాహనం నిరుపయోగం

విశాలాంధ్ర - సీతానగరం : చెత్త సేకరణకు వాహనాలు లేని పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ సాధ్యమవుతుందా? మండలంలో 21 గ్రామ పంచాయతీ పరిధిలో 23 గ్రామాలు ఉన్నాయి. వీటిలో చీపురుపల్లి, నాగంపల్లి, రాపాక, నల్గొండ, వెదుళ్లపల్లి, సింగవరం గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణకు అవసరమయ్యే వాహనాలు లేవు. అయితే వీటిలో కొన్ని పంచాయితీలలో రిక్షా, అద్దె వాహనం ద్వారా చెత్త సేకరణ చేస్తున్నారు. కానీ ఇక కొన్ని పంచాయితీలలో ఒకే పారిశుధ్య కార్మికుడు ఉండడం గమనార్హం. ఇది ఇలా ఉంటే రఘు దేవపురం, చినకొండేపూడి, సీతానగరం గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణకు ప్రభుత్వం వ్యాన్ సౌకర్యం కల్పించింది. అయితే వీటిలో రఘుదేవ పురం పంచాయతీకి చెందిన వ్యాన్ వాడుకులో లేక పోవడంతో మూలకు చేరింది. నిరుపయోగంగా ఉన్న వాహనాలను ఉపయోగ పడే పంచాయితీలకు కేటాయించ వచ్చు కదా అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా గ్రామాల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం వాహనాల కొరత, పారిశుధ్య కార్మికులు కొరతతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎలా సాధ్యమవుతుంది అని ప్రజలు మదిలో మెదిలే ప్రశ్నగా మారింది. దీనిపై అధికారులు, నాయకులు చర్యలు చేపట్టి పంచాయితీలకు పారిశుధ్య నిర్వహణకు అవసరమయ్యే సదుపాయాల కల్పన పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

సామర్లకోటలో వరుస దొంగతనాలు

భయపడుతున్న వ్యాపారులు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోటలో శనివారం రాత్రి దొంగలు మఠం సెంటర్లోని వైన్ షాపు ఎదురుగా ఉన్న పాన్ షాపు తాళాలు పగలగొట్టి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి దొంగతనం చేశారు. ఆదివారం ఉదయం స్థానికులు గుర్తించి యజమానికి సమాచారం అందించారు. ఈ షాపులో తాళాలు పగలగొట్టడం ఇది రెండో సారి. ఇదేవిధంగా ఈనెల 18వ తేదీన మెయిన్ రోడ్లో ఉన్న మొబైల్ షాప్ షట్టర్ బద్దలు కొట్టి సుమారు 6 లక్షల రూపాయలు విలువైన సెల్ ఫోన్లు, నగదు అంతకుముందు కూడా ఒకటి రెండు చోట్ల ఇలాంటి సంఘటనలు, అదేవిధంగా వరస బైక్ దొంగతనాలు. మరికొన్నిచోట్ల ఇంట్లోకి వెళ్లి దొంగతనాలు చేసేందుకు ప్రయత్నించిన సీసీ ఫుటేజ్లు తదితర సంఘటనలతో వ్యాపారులు, గృహ యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ వారంలో నిత్యం ప్రజలు సంచరించే మెయిన్ రోడ్లో రెండు షాపుల్లో దొంగతనం జరగడంతో పోలీసులు నైట్ పహారా కాస్తున్నారా లేదా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు తగిన చర్యలు తీసుకునే దొంగతనాలను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఆహ్లాదకరంగా సీపీఐ మండల సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం సిపిఐ మండల మహాసభలో కామ్రేడ్! చిట్టూరి ప్రసాద్ మండల కార్యదర్శిగా మరో 6 గురు సభ్యులు కూడిన 7 గురు మండల నూతన కమిటీ నిర్మాణ జరిగింది. లంకే కామేశ్వరరావు అధ్యక్షతన స్థానికకంగా జరిగిన మండల సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ వి శ్యామూల్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు.

మెగా పేరెంట్ మీటింగ్ వాయిదాపై ఆప్టా హర్షం

విశాలాంధ్ర - మామిడికుదురు : జూలై నెల 5వ తారీఖున నిర్వహించాల్సిన మెగా పేరెంట్ మీటింగ్ మార్పు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) పోరాటం ఫలించి మీటింగ్ వాయిదా వేయడం పై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆప్టా అధ్యక్షులు షబ్బీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షానవాజ్ హుస్సేన్ మాజిందానీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 5వ తేదీన పవిత్ర మొహర్రం పండుగ(సంతాప దినం) సందర్భంగా మెగా పేరెంట్ మీటింగ్ 5వ తేదీ బదులు జూలై నెలలో మరొక తేదీలో నిర్వహించాలని కోరుతూ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రికి ఆంధ్ర ప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశామన్నారు. జూలై 5వ తేదీన పవిత్ర మొహర్రం పండుగ (సంతాప దినం) కావడంతో మొహరం పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జులై 5న ఐచ్చిక సెలవు ప్రకటించిందన్నారు. అకడమిక్ క్యాలెండర్లో కూడా జులై 5న మొహరం ఐచ్చిక సెలవు దినంగా నమోదు చేయడం జరిగిందనీ అయితే విద్యాశాఖా ఉన్నత అధికారులు జులై 5న మెగా పేరెంట్ మీటింగ్ నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిమ్ మైనారిటీ సోదరులు జులై 5న ఉపవాసం దీక్షతొ మొహర్రం సంతపదినం జరుపుకుంటారనీ మీటింగ్ తేదీ మార్పు కోరుతూ ఆప్టా నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి మెగా పేరెంట్ మీటింగ్ను వాయిదా వేసి జూలై 10న నిర్వహించటం పట్ల ఆప్టా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి భారీ విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆల యం లో భక్తులు స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళ మాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విశాఖపట్నం, కెఆర్ఎమ్ కాలనీ వాస్త వ్యులు కీశే కుమారి బలభద్రుని వెంకట నాగ సత్య సాయి సిరి అంజన, డాటర్ ఆఫ్ మాధవరావు, విజయలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ.9,90,000లు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వసతి గదులు (కాటేజ్ రూమ్స్) నిర్మాణానికి విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఏఆర్ఎంకు ఘన సత్కారం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట ఆర్టీసీకాంప్లెక్స్లో ఏఆర్ఎంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన చేట్ల వజ్రం పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో కౌన్సిలర్ సేపెని సురేష్ మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న షాపుల యజమానులు కార్మికులు సహ ఉద్యోగులు తదితరులు పాల్గొని ఆర్టీసీలో చేట్ల వజ్రం సేవలను కొనియాడారు. పూలమాలలతో వజ్రం దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సేపెని రూప పాల్గొన్నారు.

పడ్రలో వేటకు వెళ్లి మత్యకారుడు మృతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన గ్రామ శివారు గచ్చ కాయలపోరకు చెందిన మూదే సుబ్బారావు(56) ఆదివారం రాత్రి 1గంటకు పడ్రలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆదివారం ఉద యం మృతుడు సుబ్బారావు ఇంటికి రాకపోవడంతో పడ్ర భూమిలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు గాలింపు చేశారు. పడ్ర భూమిలో చేపల కోసం వల వేసి చేతిలో వల తాడుతో పాటు, చేప సంచితో శవమై కనిపించడంతో కుటుం బ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతుడు సుబ్బారావుకు భార్య లక్ష్మి, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. సుబ్బారావు చేపల వేటకు వెళ్లి ప్రమాదవ శాత్తు మృతిన సంఘటనపై పోలీస్, రెవెన్యూ, మత్స్య శాఖ అధికారులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసారు. కాట్రేనికోన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో జిల్లాకు మూడోస్థానం

విశాలాంధ్ర - పిఠాపురం : ఈ నెల 28, 29 తేదీలలో కర్నూలు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ రగ్బీ పోటీలు జరిగాయి. ఆ పోటీల్లో మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పాల్గొన్న బాయ్స్ విభాగంలో మూడో స్థానం. గర్ల్స్ విభాగంలో మూడో స్థానం మన జిల్లాకు మొత్తం బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాలలో మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు మూడో స్థానాలు దక్కాయి. మన జిల్లా టీంకు కోచ్ మేనేజర్లుగా పిడి శేష్ కుమారి, కే నాగలింగేశ్వరరావు, వంశి, కోచ్ పి లక్ష్మణరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కోచ్ మేనేజర్లను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ సభ్యులు డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం, పిఠాపురం కూటమి నాయకులు అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా పదవీ విరమణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఎన్టీ రాజాపురం గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న ఉండవల్లి సూర్య భాస్కర రావు పదవి విరమణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి కోసం కాకుండా విద్యా ర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పని చేయాల న్నారు. ఎంతో మందిని తీర్చిదిద్దే అవకాశం ఒక ఉపాధ్యాయ వృత్తికే ఉంద న్నారు. తాళ్లూరు, రంగంపేట, కోటపాడు, ఎన్టీ రాజాపురం తదితర గ్రామా లలో పని చేశానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ నాయక్, కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహన్ రావు, చలగళ్ళ దొరబాబు, పరిమి బాబు, బిక్కిన గంగాధర్, కంటిపూడి సత్యనారాయణ, కేతిన బాబి, బొల్లం రెడ్డి రామకృష్ణ, తాళ్లూరి మధు కుమార్, వెలమాటి కాశి, మద్దిపట్ల రామకృష్ణ, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీదేవి, రాజబాబు, చావ సతీష్ బాబు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కాట్రేనికోన మండల పరిషత్ భవనానికి వాస్తు దోషమా?

- ఆందోళనలో అధికార ప్రజా ప్రతినిధులు
- కొనసాగుతున్న మరమ్మతులు

విశాలాంధ్ర - కాట్రేనికోన : నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో వాస్తు శాస్త్రంపై నమ్మకం లేకున్నా ఒక్కోసారి నిజమే అనిపిస్తోంది. నివాస గృహాలకే కాకుండా వ్యాపార భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలకూ వాస్తు అవసరం అనిపిస్తోంది. చివరకు కాట్రేనికోన మండల పరిషత్ భవనానికి వాస్తు దోషం తప్పలేదు. 1999లో నిర్మించిన ఈ మండల పరిషత్ భవనానికి అప్పట్లో బాలయోగి భవన్గా నామకరణం చేశారు. ఆలస్యంగా గుర్తించిన మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇటీవల మండపరిషత్ కార్యాలయంలో వాస్తు దోష నివారణ చర్యలు చేపట్టడం విశేషంగా చెప్పు కోవచ్చు. మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆసీనులయ్యే గదులలో వాస్తు మరమ్మతులు చేపట్టారు. ఈ గదుల్లో ఈశాన్యం దిక్కున మరుగుదొడ్లు నిర్మించడం వాస్తుకు విరుద్ధంగా ఉండి అనర్థాలు జరుగుతు న్నాయని భావించి మార్పులు చేశారు. విరుద్ధ వాస్తు ప్రభావంతో కొన్నేళ్లుగా మండలంలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంటోంది. తరచూ వివా దాలు, ఉద్రిక్తతలతో పాటు ప్రమాదాలు అకాల మరణాలు కూడా జరుగుతున్నాయి. పలువురు అధికారులు ఇప్పటివరకు మండలాన్ని ఏలిన ప్రజా ప్రతినిధులు అకాల మృత్యువాత పడడం అందరినీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రస్తుత ఆధునిక యుగంలో కొందరు వాస్తు ఏమిటని కొట్టిపారేస్తున్నా కొన్ని జరిగిన సంఘటనలు ఇది ముమ్మాటికి వాస్తు దోష మేనని చాలామంది గట్టిగా నమ్ముతున్నారు. ఇక్కడ వాస్తు దోషానికి నిదర్శనాలు లేకపోలేదు. దీనితో ఒక అడుగు ముందుకు వేసిన ఎంపీడీవో వెంక టాచలం ఇటీవల కాట్రేనికోనకు చెందిన ప్రముఖ వాస్తు నిపుణులు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రిని పిలిచి వాస్తు సూచనలు తీసుకుని అం దుకు తగ్గట్టుగా మరమ్మతులు చేస్తున్నారు. ఈశాన్యంలో మరుగుదొడ్లు ఉండటం వాస్తు విరుద్ధ మై అనర్థాలు తప్పవని జోగయ్య శాస్త్రి చెప్పారు. ఇది లా ఉండగా గత విషాద వివరాల్లోకి వెళితే 1987-92 మధ్య మండల పరిషత్ తొలి అధ్యక్షు నిగా పాలించిన లంకే వెంకటరావు, 1995-2000 మధ్య అధ్యక్షులుగా పని చేసిన సంగాని వీ రాజులు అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే 2001-2006 మధ్యకాలంలో మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన సాపే శ్రీరామమూర్తి, 2006-2011 కాలంలో మండల పరిషత్ అధ్య క్షులు కొప్పిశెట్టి వామనమూర్తులు గుండెపోటు కారణంగా మృతి చెందారు. ప్రస్తుత పదవీకాలం ముగియకుండానే మండలపరిషత్ అధ్యక్షురాలు పాలెపు లక్ష్మి ఇటీవల అనారోగ్య కారణంగా అకాల మృత్యువాత పడడంతో అందరినీ విషాదంలో ముంచింది. ఆమె స్థానంలో కొత్తగా ఎంపికైన కోలాటి సత్యవతి ప్రస్తుతం మండల పరిషత్ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు ఆండ్రు వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-దేవరపల్లి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేవరపల్లి మండలం గౌరీపట్నం మాజీ సర్పంచ్ ఆండ్రువెంకటేశ్వరరావు మృతి చెందారు అనారోగ్య రీత్యా విజయవాడలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల గౌరీపట్నంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వెంకటేశ్వరరావుకు కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు ఆండ్రు అనిల్ దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగాను తూర్పు గోదావరి జిల్లా క్వారీ అండ్ క్రషర్స్ యజమానుల సంఘం అధ్యక్షుడుగా ఉన్నారు. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న దేవరపల్లి మండలం తో పాటు గోపాలపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు జనసేన నాయకులు గౌరీపట్నం తరలి వచ్చారు .

అలాగేఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ గోపాలపురం ఎమ్మెల్య మద్దిపాటి వెంకటరాజు నివాళులర్పించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కేఎస్ జవహర్ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వెంకటేశ్వర్లుగా మృతి పట్ల తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని అన్నారు వెంకటేశ్వరరావు కుమారుడు దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్ను ఓదార్చ రూ ఆండ్రు వెంకటేశ్వరావు మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దె వెంకట రామారావు, గన్నమని హరికృష్ణ, కొటారు ధ్రువ, కాంత్మంటిపూడి సుబ్బారావు, పెనుమత్స సుబ్బరాజు ముళ్ళపూడి దొరాజి, కడియంసూర్యనారాయణ, బలుసు సత్యనారాయణ కాట్రగడ్డ శ్రీనివాస్ చౌదరి, కరుటూరి ధనుంజయుడు, బిక్కిన నాగరాజు , కోయిలమూడి తాతారావు, ముమ్మిడి సత్యనారాయణ కాట్రగడ్డ శ్రీనివాస చౌదరి యాగంటి వెంకటేశ్వరరావు ఉప్పులూరి రామారావు పాతూరి గిరిధర్ నున్న చిన్ని యాగంటి వెంకటరత్నంకొమ్మర నాగభూషణం మింటిమి సురేష్ రొంగల సత్యనారాయణ ఈలి శరత్ ముమ్మారెడ్డి సత్యనారాయణ బళ్ళ సూర్య చక్రం పిన్నమనే నవీన్ ఎంపీడీవో బి రాజారావు జనసేన నేతలు అని శెట్టి గంగరాజు, వెంకటరత్నం గోపాలపురం నియోజకవర్గం నేతలు కార్యకర్తలు వెంకటేశ్వరరావుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దుచేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కోరుతూ జులై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తూర్పుగోదావరి సిఐటియు నాయకులు ఎం సుందర్ బాబు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ చైతన్య తాపీ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ కార్మిక హక్కు లను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. శ్రీ చైతన్య తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మైకాపుల నాగేశ్వరావు, మద్దుకూరు దొరయ్య, తదితర సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారుల తయారీకి కృషి

విశాలాంధ్ర - దేవరపల్లి : జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను తయారు చేయటానికి ఆంధ్రప్రదేశ్ క్రీడ సంస్థశాప్ డైరెక్టర్‌గా తనవంతు కృషి చేయడం జరుగుతుందని నూతనంగా శాప్ డైరెక్టర్గా నియమితులైన పేరం రవీంద్రనాథ్ పేర్కొన్నారు. దేవరపల్లిలో ఆయన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకం పై రెండవసారి తనను(శాప్) డైరెక్టర్ గా నిర్మించారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడా కారులకు చేయూతనిచ్చి పీఈటీలకు అవగాహన కల్పించడం అని రాష్ట్రంలో 180 క్రీడ వికాస కేంద్రాలను తిరిగి తెరిపిస్తామని తెలిపారు. క్రీడాకా రులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. డీఎస్సీలో ఈ విధంగా ఏ పరీక్షలు రాయకుండా ఉత్తమ క్రీడాకా రులు 420 మంది ఉద్యోగం పొందే అవకాశం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి క్రీడాకారు నికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఇదేవిధంగా కోచ్ లకు పి ఈ టిలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 2015 సంవత్సరంలో దేవరపల్లి హై స్కూల్‌కి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రతిభను గుర్తించి మొదటిసారిగా షాపు డైరెక్టర్గా నియమించారని తెలిపారు. తిరిగి ఆరు సంవత్సరాల తర్వాత మరల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సంవత్సరంలో తిరిగి తనను శాప్ డైరెక్టర్గా నియమించారని తెలిపారు తాను 43 సంవత్సరాల లో అనేకమంది జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేశానని అన్నారు. తాను 2500 క్రీడాకారులకు మెడల్స్ సాధించడానికి కృషి చేశానని, దీనిలో 850 జాతీయ స్థాయిలో గోల్డ్ మెడలు సాధించారని అన్నారు. తన దగ్గర శిక్షణ పొందిన 650 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని అన్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో క్రీడా కారులను ప్రోత్సహించడానికి షాపు డైరెక్టర్గా ప్రభుత్వ సహకారంతో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముఖ్యమంత్రి కొణి దెల పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు శాప్ చైర్మన్ రవి నాయు డుకు తనకు పూర్తి సహకారం ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సమస్యల పై అవగాహన

విశాలాంధ్ర - అనపర్తి : రైతు సమస్యల పై మంచి అవగాహన కలిగిన నాగమల్ల వీరభద్రరావు(రావు)కు వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కమిటీలో స్థానం కల్పించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే,పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర రైతు కమిటీ విభాగం కమిటీలో వీరభద్రరావు నూతనంగా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలతో సత్కరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు అద్దంకి ముక్తేశ్వరరావు,కేతా శ్రీనివాస్, సాంబత్తుల చంటి, ద్వారంపూడి వెంకటరెడ్డి, మండ రాజారెడ్డి,కర్రెద్ల వెంకన్న బాబు, విజయ్ రెడ్డి, కర్రి శ్రీ వెంకటరెడ్డి, తాతారెడ్డి, వీరెడ్డి, రాయుడు రాఘవ, సుధాకర్ రెడ్డి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యాలు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించి, ప్రతి ష్టాత్మక ఐఐటీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శ్యామలాదేవి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పి జాహ్నవి 600కి 574, టి వి ఎస్ కిరణ్ 600కి 570 మార్కులు సాధించారని, వీరికి నూజివీడు ఐ ఐ టీలో సీటు వచ్చింది అని అన్నారు. ఈ విద్యార్థులు సాధించిన విజయం మరికొంత మంది విద్యా ర్థులు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ విజయం సాధించడం పై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

చెక్కులు, నోట్లు పోయినవి

అనపర్తి మండలం అనపర్తికి చెందిన **తేలు సోమ శంకర్ మణిలాల్** అనే నేను నా తండ్రి **తేలు శ్రీనివాసరావు** రాజమహేంద్రవరానికి చెందిన నక్కా సూర్యకుమారికి **28-06-2025**న బాకీ చెల్లించి ఆలమూరు యాక్సిస్ బ్యాంకు చెందిన **చెక్ నెంబర్ 220246 నుండి 220255 (10 ఖాళీ చెక్కులు)**, సంతకం, వేలి ముద్రలు వేసిన ఏడు నావి, నా తండ్రి శ్రీనివాసరావు ఖాళీ ప్రామిసరీ నోట్లు మూడు **(మొత్తం 10)** తీసుకుని అనపర్తి రావడం జరిగింది. చెక్కులు నోట్లు బ్యాగ్‌లో పెట్టి మోటార్ సైకిల్ కవర్లో పెట్టి అదే రోజు అనపర్తి ఎస్‌బిఐ ఏటిఎం వద్ద ఆగి అమౌంట్ డ్రా చేసుకుని లోపలికి వెళ్ళి వచ్చేలోపు ఎవరో దొంగలించడం జరిగింది.

కావున ఇదే విషయం పోలీసులుకి రిపోర్టు, చుట్టుపక్కల బ్యాంకు వారికి సైతం ఒక రిపోర్టు రూపంలో అందజేయడం జరిగింది. కనుక ఈ చెక్కులు లేదా ప్రాంసరీ నోట్లు ఎవరికైనా దొరికితే తిరిగి ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా లిటిగేషన్ చేసిన ఎడల చట్ట ప్రకారం తీసుకునే యావత్ చర్యలకు బాధ్యులు అగుదరని పత్రికా ప్రకటన ద్వారా తెలుపుకుంటున్నాను.

తేలు సోమ శంకర్ మణిలాల్
తండ్రి తేలు శ్రీనివాసరావు,
డోర్ నెం: 6-97, పంచాయతి స్ట్రీట్, షేషగిరిరావుపేట,
అనపర్తి. ఫోన్ నెం: 9133566672

ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు
నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

- విశాలాంధ్ర కథనానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూర్పు గోదావరి జిల్లా వైద్యాధికారి కె వెంకటేశ్వరావు స్పష్టం చేశారు. నిన్నటి రోజున విశాలాంధ్ర దిన పత్రికలో రోగులను తీసుకురండి.. తాంబూలం ఇస్తాం అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా విశా లాంధ్ర కొవ్వూరు ప్రతినిధితో మాట్లాడుతూ ఒక ప్రెస్ నోట్ ను రిలీజ్ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2002 ప్రకారం అదేవిధంగా 2007 లో ఏర్పరిచిన నిబంధనల ప్రకారం రూల్స్ ఉన్నాయన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి ఆదే శాలు ఇప్పటికే జారీ అయ్యాయని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఆసుపత్రిలలో సేవలో రేట్లను స్పష్టంగా రెండు భాషల్లో అనగా తెలుగు ఇంగ్లీష్ భాషల్లో రిసెప్షన్ వద్ద ప్రదర్శిం చాలన్నారు. అదేవిధంగా రేట్లు జాబితాను ప్రతి సంవత్సరం జూన్ 1 లోపు రిజిస్టింగ్ అథారిటీకి పంపించాలన్నారు రోగులకు చికిత్స ప్రారంభించే ముందు వివరణాత్మకంగా సేవల వివరాలను ఖర్చులను కచ్చితంగా తెలియజేయాలన్నారు రోగులకు చికిత్స ప్రారంభించే ముందు వివరణగా సేవల వివరాలు ఖర్చులను తెలియజేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రైవేట్ పబ్లిక్ రంగాల మధ్య సమన్వయంతో పని చేస్తున్నాం అని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల రేట్లు రోగుల మోసపూరిత రిఫరెన్స్ తదితర అంశాలను జిల్లా మానిటరింగ్ కమిటీ తగిన విచారణ చేస్తుందన్నారు.

మహా టీవీ ఛానల్ కార్యాలయంపై దాడికి నిరసన

విశాలాంధ్ర - గోపాలపురం : మహా టీవీ ఛానల్ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ నియోజకవర్గం , ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్లు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏఎంసీ డైరెక్టర్ కూనపం ప్రసాద్ బాబు జర్న లిస్టు సంఘాల నాయకులు కలిసి స్థానిక చెక్పోస్ట్ సెంటర్ నుండి పోలీస్ చేసేవరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ దుర్గారావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా తొడిగర్ల సువర్ణ రాజు, ప్రసాద్ బాబు మాట్లాడుతూ మహా టీవీ కార్యాలయం పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో టిఆర్ఎస్ నాయకులు భావ స్వేచ్ఛ ను హరించాలని చూడటం పిరికిపంద చర్య అన్నారు పొరపాటు జరిగితే న్యాయబద్ధంగా పోరాడాలే తప్ప భౌతిక దాడులకు దిగడం హేయ మైనా చర్య అన్నారు. మీడియాపై దాడులకు పాల్పడిన వారిని, ప్రోత్సహించిన వారిని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు టిడిపి, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

12వ పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలి

-ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్టీయూ సమావేశం జిల్లా అధ్యక్షులు మొర్ల శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక ఎస్టీయూ భవన్ కాకినాడ నందు జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పెండింగ్ బకాయిలను 11వ పిఆర్సీ బకాయిలను సరెండర్ లీవ్ బకాయిలను ఏపీ జీఎల్ఐ బకాయిలను పిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇప్పటికే ఆలస్యమై ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోయారని 12వ వేతన సవరణ కమిటీని వెంటనే నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బదిలీలు పదోన్నతులు పూర్తయినందున ఇంకను ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో డీఎస్సీ అభ్యర్థులు వచ్చేవరకు అకాడ మిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించి పాఠశాల విద్యా బోధనకు ఆటంకం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆ విధంగా వీటిని చేపట్టా లని డిమాండ్ చేశారు. 2008-1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవ త్స రాల వయో పరిమితికి పెంచాలని వారిని రెగ్యులర్ విధానంలో నియ మిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసు మంచి కాశీ విశ్వనాథ, రాష్ట్ర కార్యదర్శి యు శ్రీను, అసోసియేట్ అధ్య క్షులు శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాంబాబు, స్టేట్ కౌన్సిలర్ పామ శ్రీను, సంపత్ కుమార్, అ శ్రీరామ్ చంద్ర మూర్తి, పీ రామ కృష్ణ, పి కృష్ణ, 98 మీా ఉపాధ్యాయులు, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు.

వరాహవతారంలో జగన్నాథ స్వామి

విశాలాంధ్ర - ద్వారకా తిరుమల : ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం జగ న్నాథ స్వామి రథోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి వారు ఆదివారం వరాహ అవతారంలో భక్తులకు కనువిందు చేశారు. ఇలా విశేష అలంకారంలో ఉన్న స్వామివారిని భక్తులు కనులారా తిలకించారు.

ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పాలన

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని లిటరరీ క్లబ్ నందు చంద్రబాబు నాయుడు పథకాలను గుర్తుకు తెస్తూ బాబు శ్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ 2014లో అబద్దపు హామీలిచ్చి అధికారం పొందిన చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 2019లో అధికారం లోనికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ సుపరిపాలన అందించారని, జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు నాయుడు పార్టీలను కలుపుకొని కూటమి పేరుతో ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారం పొందరన్నారు. చంద్రబాబు అంటే అబద్ధం మోసం

అంటే చంద్రబాబు అనే నినాదంతో కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తున్నారు. చంద్రబాబు నాయుడు మోస పూరిత పరిపాలన రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఓటమి భయంతో కూటమి జతకట్టి అబద్దపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు, తూర్పుగోదావరి జిల్లా యువజన అధ్యక్షులు కంతమణి రమేష్, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం పరిశీలకులు శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయ కులు కోడూరి శివరామకృష్ణ, బండి పట్టాభి రామారావు అబ్బులు, కొవ్వూరు పట్టణ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షులు జొన్నకుట్టి పోసిరాజు, చాగల్లు మండల పరిషత్ అధ్యక్షులు మట్టా వీరస్వామి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు లిల్లి వెంకట పద్మలీల, చాగల్లు మండల అధ్యక్షులు మట్టా వెంకట్రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రేపు మలకపల్లి గ్రామంలో సీఎం పర్యటన

విశాలాంధ్ర- కొవ్వూరు : తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో , అనంతరం పి.4 గ్రామ సభలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో జూలై ఒకటి మంగళవారం సీఎం పర్యటన నేప థ్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గంలో తాళ్ల పూడి మండలం మలకపల్లి గ్రామంలో పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని తెలియచేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, సిపివో ఎల్ అప్పల కొండ, డిఆర్డిఏ పిడి ఎన్వివిఎస్ మూర్తి, డీఎంహెచ్ఓ కె. లక్ష్మీ నారా యణ, హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి , డిటిసి

ఆర్ సురేష్, డీఎం హెచ్ వో కే వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఎస్బివి రెడ్డి , ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్ ఎంపిడివో లు, తదితరు లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియ చేశారు. ముఖ్యమంత్రి పర్య టనను పురస్కరించుకుని, భద్రతా పరమైన ఏర్పా ట్లు, గ్రామసభ తదితర అంశాలపై హెలిప్యాడ్ , రూట్ మ్యాప్‌పై , మెడికల్ క్యాంపు ఏర్పాటు , అగ్ని మాపక వ్యవస్థ ఏర్పాట్లు , విద్యుత్ సరఫరా పై కలె క్టర్ సూచనలు చేశారు. ఈ పర్యటన పూర్తి స్థాయి లో విజయవంతం చేయడంలో, అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రాను న్న 24 గంటల సమయాన్ని వృధాపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పెన్షన్ పంపిణీ కోసం లబ్ధిదారులు గుర్తింపు, మార్గ దర్శులతో, లబ్ధిదార కుటుంబాల తో ముఖ్య మంత్రి ముఖాముఖి సంబంధించి జాయింట్ కలె క్టర్, ఆర్డీవో, డిఆర్డిఏ పిడి లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సౌండ్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా సమన్వయం తదితర అంశాలను సమాచార శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రోటోకాల్ అనుసరించి ఏర్పాట్ల ను పర్యవేక్షణ చేయాల్సి ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెం దుర్తి వెంకటేష్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు, ఎస్పీ డి నరసింహా కిషోర్, కొవ్వూరు డీఎస్పీ, కొవ్వూరు నియోజక వర్గం బీజేపీ పార్టీ ఇంచార్జీ, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మలకపల్లి గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది.

కాకినాడ సిటీ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - కాకినాడ : పాత్రికేయులు వృత్తిధర్మంతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని డా ఓబుల్ రెడ్డి హెల్త్ కేర్ ఉ మల్టిస్పెషాలిటీ సెంటర్ అధినేత, గుండెవ్యాధి నిపుణులు డా గజ్జల ఓబుల్ రెడ్డి, జనరల్ సర్జన్ డా మల్లాడి భార్గవి సూచించారు. కాకి నాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మోహన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు స్థానిక భానుగుడి వద్దగల జన్మభూమి పార్కు సమీ పంలోని హెల్త్ కేర్ సెంటరులో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలివిడతలో ముం దుగా పేర్లు నమోదు చేసుకున్న సుమారు 50 మంది పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సల హాలతో బాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. రక్త, షుగర్, బీపీ టెస్ట్, 2డి ఎకో గుండె పరీక్షలు, గుండె స్కానింగ్, ఈసీజీ, తదితర పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు సూచించారు. అలాగే మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా అధ్య క్షుడు రాజేష్, కార్యదర్శి మోహన్, కార్యవర్గ సభ్యులు ఆకెళ్ళ శ్రీనివాస్, వెంకట రమణ, చిస్టీ, గుండు శ్రీను, సూర్యనారాయణ, సీని యర్ పాత్రికేయులు అంజిబాబు, కృష్ణంరాజు, సాయినాథ్ తదితరులు వైద్యనిపుణులకు చిరు సత్కారం చేసి మెమెంటో బహూకరించారు. ఈసందర్భంగా డా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో పాత్రికేయులు ఒత్తిడికి గురౌతారని, తద్వారా ఆరోగ్య సమస్యలు ఎదు ర్కొంటున్నారని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు కోరిన వెంటనే ఉచితంగా పరీక్షలు నిర్వహిం చామన్నారు. పాత్రికేయులకు తక్కువ వ్యయం లో వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మచ్చుకైనా కానరాని మానవత్వం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : మానవత్వం మచ్చుకైనా కానరాని అమానుషమైన ఘటన జంగారెడ్డి గూడెం పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. మానవత్వం ఏ స్థాయికి దిగజారాయే మనకు అర్థమ వుతోంది. పేగు బంధం కాన రాలేదు..చరమాంకంలో కూడా 94 సంవత్సరాల వృద్ధురాలను పట్టించుకోలేదు. నాలుగు సంవత్సరాల క్రితం జంగారెడ్డిగూడెంలోని సీతామహాలక్ష్మి వృద్ధుల వికలాంగుల అనాధ ఆశ్రమంలో సభ్యురాలుగా నివాసం ఉంటున్న కోడూరి శకుంతల అనారోగ్యంతో మృతి చెందింది.చివరి దశలో అనారోగ్యంతో ఉందని, మృతురాలి కుటుంబ సభ్యులకు తెలియజేసిన ఆశ్రమానికి రాలేదు.తీవ్ర అనారోగ్యంతో జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతుందని, అక్కడే జాయిన్ చేశామని తెలియజేసి నప్పటికీ పట్టించుకోలేదు. చివరికి ఆమె ఆదివారం మృతి చెందింది. 94 సంవత్సరాల వృద్ధురా లైన శకుంతల అం త్యక్రియలు అన్నీ తానై సీతా మహ లక్ష్మి వృద్ధుల అనాధ ఆశ్రమ నిర్వాహకుడు జయవరపు శేఖర్ చేశారు. అప్ప టిదాకా అంత్యక్రియలు చేస్తామని ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు,చివరి నిమిషంలో ముఖం చాటేశారు. దీంతో శేఖర్, వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య అంత్యక్రియలు చేశారు.